క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేటరూరల్: సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా శనివారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ వెంకటరత్నం తెలిపారు. అశ్వారావుపేటలోని 220కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.
దమ్మపేట: మండల పరిధిలోని మందలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ సాయికిరణ్ తెలిపారు. మందలపల్లి, దమ్మపేట, అచ్యుతాపురం, రంగువారిగూడెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.
బూర్గంపాడు: మండల పరిధిలోని చెరువు సింగారం, ముసలిమడుగు, కృష్ణసాగర్ గ్రామాలకు 11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి 10 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ ఉపేందర్ తెలిపారు.

బాలికలు క్రీడల్లో రాణించాలి

భద్రాచలంటౌన్: బాలికలు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని బాలికల కళాశాల వసతి గృహం అధికారిణి అపర్ణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటల పోటీలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అరుణ, పీఈటీ రాంబాబు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ..


రగ్గులు అందజేస్తున్న దాతలు

ములకలపల్లి: మండలకేంద్రానికి సమీపంలో గుత్తికోయ గుంపు కొమరంభీం నగర్ వాసులకు సొసైటీ మాజీ అధ్యక్షుడు పుష్పాల జగన్నాథం జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు వలస ఆదివాసీలకు శుక్రవారం రగ్గులు వితరణగా అందజేశారు. పుష్పాల వెంకన్న, పుష్పాల చందర్‌రావు, నందకూరి లక్ష్మి, విశ్రాంత ఉద్యోగి బండారి పోచాలు, పుష్పాల సాయి తదితరులు పాల్గొన్నారు.

నగర సంకీర్తన

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప మాలధారులు నగర సంకీర్తన వైభవంగా చేపట్టారు. తెల్లవారుజామున మాలధారులు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ ఊరేగించారు. అనంతరం గ్రామంలోని శ్రీ దాసాంజనేయ ఆలయంలో స్వామి వారికి అభిషేక పూజలు చేపట్టారు. గురుస్వాములు జీరి సత్యనారాయణ, వేముల శ్రీను, గోసుల వెంకటేశ్వర్లు, పవన్, డింగి నాగేశ్వరరెడ్డి, పూదోట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నిర్వాహకులు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో నూతన జియో పెట్రోల్‌బంక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రధాన గ్రామంలో ఉన్న బంకును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంక్ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

ములకలపల్లి: సీపీఎం మండల మహాసభను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు. ములకలపల్లిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21న మాధారం గ్రామంలో నిర్వహించే సభలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఊకంటి రవికుమార్, పాడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజా, గొగ్గెల ఆదినారాయణ, నిమ్మల మధు, కుంజా రామ్మూర్తి, గోపగాని లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: లక్ష్మీనగరంలోని ఆలయంలో శివలింగం ఆకారంలో దీపాలంకరణ..



అశ్వారావుపేటరూరల్: శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



దీపం జ్యోతి నమోస్తుతే..

భక్తి శ్రద్ధలతో కార్తీకపౌర్ణమి
- కిక్కిరిసిన శైవక్షేత్రాలు
- ఆలయాల్లో భక్తుల పూజలు

కార్తీకపౌర్ణమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం శివాలయాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పుట్టలో పాలు పోశారు.

– సాక్షి నెట్‌వర్క్


పినపాక: చింతలబయ్యారం శివాలయంలో..


గుండాల: పడుగోనిగూడెంలో..


మణుగూరు టౌన్: నీలకంఠేశ్వరాలయంలో..


అన్నపురెడ్డిపల్లి (చండ్రుగొండ): హోమ పూజలు..


బూర్గంపాడులో..


కరకగూడెం: పుట్ట వద్ద మహిళల పూజలు

వైభవంగా గట్టు జాతర

కరకగూడెం: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని సమత్ భట్టుపల్లి గ్రామశివారులోని నందిగామ తోగు ప్రాంగణంలో సమ్మక్కసారలమ్మ జాతర(గట్టుజాతర) శుక్రవారం వైభవంగా జరిగింది. సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. ఉదయం నుంచి పుట్టలో పాలు పోయుట, మహాపూర్ణాహుతి, శ్రీ సమ్మక్క నాగ దేవత సహిత పగిడిద్దరాజుల ఎదుర్కోలు, వార్షిక కల్యాణ మహోత్సవం, అమ్మవారు గంగస్నానం, దీపాలంకరణ తదుపరి గిరిజన సాంప్రదాయం నృత్యాలు దేవరబాల పోలెబోయిన కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.


వనదేవతను గుడిలోకి తీసుకొస్తున్న పూజారులు, భక్తులు

సీఎంఆర్‌ఎఫ్‌తో చేయూత..

- ఎమ్మెల్యే పాయం


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

అశ్వాపురం: రోగాల బారిన పడి రూ.లక్షలు ఖర్చు పెట్టి ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మందికి ఆర్థిక చేయూత అందిస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో అశ్వాపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో 18 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే పాయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కొండలరావు, బేతం రామకృష్ణ, తూము వీరరాఘవులు, వెంకటరెడ్డి, చెంచల రాము, మల్లయ్య, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, వెంకటరమణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సర్వేను వేగవంతం చేయాలి


సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ ముజాహిద్

బూర్గంపాడు: సమగ్ర కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఎన్యూమరేటర్లకు తహసీల్దార్ ముజాహిద్ తెలిపారు. సారపాకలో జరుగుతున్న ఇంటింటి సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలని, ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లకు పూర్తిస్థాయిలో వివరాలను అందించాలన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ముత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో గుడిసెలు


పాకలు వేస్తున్న గిరిజనులు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం సమీపంలోని ఎర్రగుంటపల్లి వద్ద రెండేళ్లుగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని పేద గిరిజనులు ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో వంద మంది గిరిజనులు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వాటిలో తాత్కాలికంగా పూరి గుడిసెలు, పాకలు వేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఫారెస్టు అధికారులు, సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లి ఆక్రమణదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గోగినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో స్థలాలు లేని నిరుపేద గిరిజనులకు కేటాయించడంతో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలను పంపిణీ చేయాలని కోరారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేక విమర్శలు


సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్య, నాయకులు

అశ్వాపురం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెట్టి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వంపై విచక్షణ లేకుండా పోస్టులు పెడితే ఊరుకునేది లేదన్నారు. మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, నాయకులు ఓరుగంటి రమేష్, తెల్లం వీరభద్రం, గాదె వెంకటరెడ్డి, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, రాగం మల్లయ్య, చెంచల రాము, కొండలరావు, సామకూరి వెంకన్న పాల్గొన్నారు.

ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న అయోధ్య

మణుగూరు రూరల్: సీపీఐ శత ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య పిలుపునిచ్చారు. మండలంలోని బావికూనవరం గ్రామంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కొడిశాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలి

మణుగూరు రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పట్ల ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వీడాలని మాజీ జెడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ప్రారంభించారే కానీ రైతులకు అవసరమైన సౌకర్యాలను మాత్రం కల్పించలేదన్నారు. తద్వారా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాలను, బరకాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు రైతు భరోసా, సన్న వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాలని, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్కడక్కడ రైతులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో రైతులు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు.

మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు


దమ్మపేట: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జారె, కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో భారీ కేకులను కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కేవీ.సత్యనారాయణ, రమేష్, నాగప్రసాద్, దొడ్డా భాస్కరరావు, సత్యనారాయణ, రామారావు, నాగబాబు, చిన్నచంద్రరావు పాల్గొన్నారు.
భద్రాచలంటౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, అనంతరం మానవసేవ వృద్ధాశ్రమంలో పండ్లు పంచిపెట్టారు. రామ్మోహన్‌రెడ్డి, సుధీర్, సాంబయ్య, శ్రీను, సుధాకర్ ఉన్నారు.
దుమ్ముగూడెం : మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మట్టా శివాజీ, సేవాదళ్ అధ్యక్షుడు పిలక వెంకటరమణారెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.
అశ్వారావుపేటరూరల్: స్థానిక అమ్మ సేవా సదనం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిచ అన్నదానం చేసి, స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. రెడ్డిగూడెం గ్రామంలోని ప్రధాన రహదారి విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడీ బల్బులను ఏర్పాటు చేయించారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.పాషా, బాలయ్య, శ్రీనివాసరావు, రాణా ప్రసాద్, వసంతరావు, వెంకన్న, రాంబాబు పాల్గొన్నారు.
చండ్రుగొండ : మండలకేంద్రంలో కేక్‌కట్ చేయగా కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, ఏడుకొండలు, నల్లమోతు రమణ, ఎస్డీ రసూల్, సురేష్, రామారావు, మాజీ సర్పంచ్ రుక్మిణి పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లిలో కేక్‌కట్ చేయగా వనమా గాంధీ, గఫార్, వెంకట్, అహెమద్ పాల్గొన్నారు.
ములకలపల్లి: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు పర్వతనేని అమర్‌నాథ్, కరుటూరి కృష్ణ, మాజీ ఉపాధ్యక్షుడు పువ్వాల మంగపతి, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మాజీ ఉపసర్పంచ్ బాల అప్పారావు, మాజీ సర్పంచ్ కారం సుధీర్, ఖాదర్ బాబా పాల్గొన్నారు.

పోరాటయోధుడు బిర్సాముండా

- ఘనంగా బిర్సాముండా జయంతి
- పంచాయతీల్లో పీసా గ్రామసభలు

● చర్ల: ఆదివాసీ ఉద్యమాల పోరాటయోధుడు బిర్సాముండా అని, ఆయన్ని ప్రతీ ఆదివాసీ ఆదర్శంగా తీసుకుని సమస్యలపై పోరాటం చేయాలని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ అన్నారు. శ్రీ భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని సత్యనారాయణపురం ఎస్టీ బాలుర వసతి గృహంలో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
● మణుగూరు రూరల్: మండల పరిధిలోని రామానుజవరం పంచాయతీ కార్యాలయంలో బిర్సాముండా చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలు బాడిశ చిన్నారాములు, మందారి ఆదయ్యలను సన్మానించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బాడిశ సతీష్, బాడిశ ఏసుబాబు, బాడిశ నగేష్, బాడిశ శంకర్, మడకం బాబురావు, బొల్లం మధర్, నోముల రవి, కణితి భద్రయ్య, ప్రసాద్, ఏఎన్ఎం శ్రావణి పాల్గొన్నారు.
● దమ్మపేట: మండలంలోని జగ్గారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. నాయకులు కారం శ్రీరాములు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, కట్టం ఎర్రప్ప, సోయం వెంకటేశ్వరరావు, తోలెం దుర్గ తదితరులు పాల్గొన్నారు.
● దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని ఏకలవ్య పాఠశాల ఆవరణలో బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు సోందె మల్లురూ, సరియం కోటేశ్వరరావు, కురసం వీరస్వామి, బొర్రయ్య, కారం గోపాల్, సిబ్బంది, పాల్గొన్నారు.


మణుగూరు రూరల్: బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పీసా గ్రామసభలు..

● అశ్వారావుపేటరూరల్: బిర్సాముండా జయంతి సందర్భంగా గ్రామాల్లో పీసా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మండలంలోని రామన్నగూడెం పంచాయతీ వద్ద నిర్వహించిన సభలో హెచ్‌ఎం ప్రసాదరావు, పీసా కమిటీ వైస్ చైర్మన్ మడకం నాగేశ్వరరావు, కార్యదర్శి మాడి సీతారాముడు, జీపీ కార్యదర్శి ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్ సుజాత, కోర్సా శ్రీను, ప్రసాద్, చింతం దుర్గారావు, అక్కమ్మ పాల్గొన్నారు.
● చండ్రుగొండ: మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. బిర్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఎంపీడీఓ బయ్యారపు అశోక్, ఎంపీఓ ఖాన్, పంచాయతీల సెక్రటరీలు, నాయకులు భోజ్యానాయక్, నల్లమోతు వెంకటనారాయణ, ఉప్పతల ఏడుకొండలు, ఎస్డీ రసూల్, ఫజల్‌బక్ష్, బొర్రా సురేష్ పాల్గొన్నారు.
అన్నపురెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బిర్సాముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ మహాలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.
● గుండాల: మండలంలోని పంచాయతీ కార్యాలయంలో పీసా గ్రామసభ నిర్వహించారు. అదేవిధంగా మామకన్ను గ్రామంలో ఏకలవ్య పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యక్షుడు పెండేకట్ల పెంటయ్య, పీసా కార్యదర్శి గోవింద నరసింహారావు, ఎఫ్‌ఆర్‌సీ అధ్యక్షుడు ఈసం కృష్ణ, అర్రెం నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది నాగరాజు, అనిల్, ఏకలవ్య ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ ముఖేష్, ముత్యమాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
● భద్రాచలంఅర్బన్: భద్రాచలం పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేసి బిర్సాముండా చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. భద్రాచలం పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు, నాయకులు కుంజా ధర్మా, ముర్ల రమేష్, పూనెం వీరభద్రం, పూనెం కృష్ణ పాల్గొన్నారు.
● అశ్వాపురం: మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పీసా గ్రామసభలు నిర్వహించారు. మండల పరిధిలోని గొందిగూడెం పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఎంపీఓ ముత్యాలరావు అధ్యక్షతన వహించి పీసా చట్టం, ఫారెస్ట్ రైట్ యాక్ట్ అవగాహన కల్పించారు. వృద్ధులను సన్మానించి వారితో పండ్ల మొక్కలు నాటించారు. పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, పీసా మొబిలైజర్స్, ఎంటీఆర్డీ ప్రతినిధి పద్మ పాల్గొన్నారు.


చర్ల: నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు


దమ్మపేట: జగ్గారంలో..


దుమ్ముగూడెంలో..


భద్రాచలంఅర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు


అశ్వారావుపేటరూరల్: నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


గుండాల: గ్రామసభలో మాట్లాడుతున్న పెంటన్న


చండ్రుగొండ: సన్మానిస్తున్న అధికారులు


అశ్వాపురం: గొందిగూడెంలో గ్రామసభ..